క్లుప్తంగా

జీపు యాత్రను జయప్రదం చేయండి



ఖలీల్‌వాడి: అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 19న జరిగే జీపు యాత్రను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు దేవగంగు, జిల్లా కోశాధికారి చంద్రకళ, గౌరవాధ్యక్షులు రమేష్ బాబు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం నగరంలోని యూనియన్ కార్యాలయంలో యాత్ర పోస్టర్లను వారు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. యూనియన్ నాయకులు మంగాదేవి, శివరాజమ్మ, వాణి, సూర్యకళ, అరుణ, సరిత, జ్యోతి, లావణ్య, విజయ, భాగ్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ కుల వృత్తుల్లో పద్మశాలీలను చేర్చాలి

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ కుల వృత్తుల జాబితాలో పద్మశాలీలను చేర్చి ప్రతి పద్మశాలి కుటుంబానికి రూ. 5లక్షల రుణాలు మంజూరు చేయాలని బీఎల్‌పీ (బహుజన లెఫ్ట్ పార్టీ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాల వల్ల పద్మశాలీలు చేనేత వృత్తిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీలను ఆదుకోకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

బీసీలను మోసం చేస్తున్న కేసీఆర్ సర్కార్

సుభాష్‌నగర్: బీసీలను అన్నిరంగాల్లో కేసీఆర్ సర్కార్ మోసం చేస్తోందని, బీఆర్‌ఎస్‌కు ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెనకబడిన వర్గాలు, అత్యంత వెనకబడిన వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి నయవంచనకు గురి చేస్తోందన్నారు. స్వయం ఉపాధి కోసం సుమారు 9లక్షల మంది బీసీలు దరఖాస్తు చేసుకున్నారని, అవన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. తాజాగా కులవృత్తుల వారికి రూ.లక్ష పేరిట రుణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ఇది ముమ్మాటికీ మరో మోసానికి తెరలేపినట్టేనని, బీసీలు గ్రహించాలని కోరారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

ఇందల్వాయి: కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ గౌడ్ తల్లి అనారోగ్యంతో ఉండటంతో ఆమెను శనివారం ఆయన పరామర్శించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు తాహెర్ బిన్ అందాన్, వెంకట్ రెడ్డి, ఎల్‌ఐసీ గంగాధర్, లారి గంగారెడ్డి, సంతోష్ రెడ్డి, మల్లేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని సీతారాం నగర్‌లోగల తెలుగు–వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించినట్లు తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు సమత, వాణిశ్రీ, వాణి, లలిత, రమ తదితరులు పాల్గొన్నారు.

ఒకరి అదృశ్యం



సాయిలు

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామానికి చెందిన పడకంటి సాయిలు అదృశ్యమైనట్లు ఎస్‌హెచ్‌ఓ మహేష్ శనివారం తెలిపారు. సాయిలుకు తన భార్య లక్ష్మితో చిన్న చిన్న గొడవలు జరిగేవి. ఈక్రమంలో జూన్ 5న మధ్యాహ్నం డబ్బుల ఖర్చు విషయంలో లక్ష్మి, సాయిలుకు గొడవ జరిగింది. దీంతో ఇంటి బయట మంచంపై పడుకున్నాడు. ఆ తర్వాత మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సాయిలు కోసం గ్రామంతోపాటు బంధువుల ఇళ్లల్లో ఎంత వెతికినా కన్పించలేదు. దీతో లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హరితహారానికి సర్వం సిద్ధం!..

- మోపాల్ మండలంలో మొక్కల లక్ష్యం 1.21లక్షలు
- స్థలాలు గుర్తించే పనిలో సిబ్బంది నిమగ్నం



హరితహారం మొక్కలు నాటేందుకు బాడ్సిలో గుర్తించిన ఇరిగేషన్ స్థలం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో హరితహారం కార్యక్రమానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు. కార్యక్రమంలో భాగంగా మోపాల్ మండలానికి 1.21లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటికే అందుకు తగిన మొక్కలను గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో పెంచుతున్నారు. ప్రభుత్వం నుంచి తాజాగా వెలువడిన ఆదేశాల మేరకు మొక్కలు నాటడానికి అవసరమయ్యే స్థలాలను గుర్తించడంలో ఉపాధి సిబ్బంది నిమగ్నమయ్యారు.

మండలంలో 21జీపీలు..

మోపాల్ మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో అవసరం మేరకు (లక్ష్యం కంటే అధికంగా) నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. నర్సరీల్లో నాసిరకం మొక్కలు లేకుండా ఎంపీడీవో సహా, ఉపాధిహామీ మండలస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మండలానికి మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించిన నేపథ్యంలో అందుకు తగిన చర్యలు చేపడుతున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, విద్యాశాఖ, విద్యుత్, సహకార, ప్రయివేటు స్థలాలు తదితర వాటిని గుర్తిస్తున్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేసుకుంటున్నారు.

19న బాడ్సిలో హరితోత్సవం..

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న ప్రభుత్వం హరితోత్సవం కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈసందర్భంగా మండలంలోని బాడ్సి గ్రామంలో హరితోత్సవం ఘనంగా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఆ రోజు నుంచే హరితహారం కార్యక్రమం అధికారికంగా ప్రారంభమవుతోంది. ఇందుకోసం బాడ్సిలో గల ఇరిగేషన్ స్థలాన్ని ఎంపిక చేశారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటించేందుకు మండల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా గ్రామాల్లోనూ మొక్కలు నాటడానికి అవసరమయ్యే స్థలాలను వేగంగా గుర్తించాలని ఆదేశించారు.

లక్ష్యం మేర మొక్కలు నాటుతాం..

మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం. అవసరమైన మొక్కలు అందుబాటులో ఉంచాం. 19న బాడ్సి గ్రామంలో హరితోత్సవానికి ఏర్పాట్లు చేపడుతున్నాం. గుంతలు తవ్వి, మొక్కలు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించాం.

–సునీత, ఏపీవో, మోపాల్

నాణ్యమైన తునికాకు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని శివాజీ, హిమ్మత్ లాల్, టెలిఫోన్ బీడీ కంపెనీ పరిధిలోని బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు ఇవ్వాలని, సకాలంలో వేతనాలు అందించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం ఆయా యాజమాన్యాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ ఏరియా కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ.. బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు సరైన ఉపాధి అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ కార్మికశాఖ అధికారులు బీడీ కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆకు తక్కువ వేయడం వల్ల బీడీ కార్మికులు బయట నుంచి ఆకు కొనుగోలు చేసి భర్తీ చేస్తూ నష్టపోతున్నారని తెలిపారు. ఈ విషయమై అనేకసార్లు బీడీ కంపెనీల యాజమాన్యాలకు, ప్రభుత్వ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బీడీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మురళి, టేకేదార్లు గంగాధర్, నారాయణ, శ్రీహరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ముగిసిన లలితాదేవి ఆశ్రమాలయ వార్షికోత్సవం



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో గల లలితా దేవి ఆశ్రమాలయ 20వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా లలిత మహాత్రిపుర సుందరి సపరివార దేవతలకు అర్చకులు మహాభిషేకం, మహా పుష్పార్చన, చండీ హవనం, అఖండ లలిత పారాయణం, పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

అర్బన్ పార్క్ కోసం స్థల పరిశీలన



ఇందల్వాయి: మండలంలోని నేషనల్ హైవే పక్కన అడవిలో అర్బన్ పార్క్ నిర్మించడానికి శనివారం రాత్రి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, డీఎఫ్‌వో వికాస్ మీనా స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఎంపీపీ రమేష్ నాయక్, ఎంపీటీసీ చింతల దాసు, ఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా అలుక కిషన్ జన్మదిన వేడుకలు



సుభాష్‌నగర్: టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ జన్మదిన వేడుకలు శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కిషన్‌ను ఆహ్వానించి, సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి టీఎన్‌జీవో కార్యాలయంలో అలుక కిషన్ జన్మదిన వేడులకు హాజరై గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తన ఛాంబర్‌లో కిషన్‌ను సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, టీఎన్‌జీవో జిల్లా కార్యవర్గం, యూనిట్‌శాఖల అధ్యక్ష, కార్యదర్శులు విచ్చేసి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, మాజీ కార్యదర్శి అమృత్‌కుమార్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, నాయకులు ఆకుల ప్రసాద్, పోల శ్రీనివాస్, సతీష్ కుమార్, బీఎల్ శంకర్, నాగరాజు, వసుమతి దేవి, జాఫర్ హుస్సేన్, సత్యం, అతిక్, సుమన్, దినేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాసరలో అలరించిన కవి సమ్మేళనం



బాసరలో కవి సమ్మేళనంలో పాల్గొన్న ఇందూరు, బోధన్ కవులు

నిజామాబాద్ సిటీ: నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి ఆలయ సన్నిధిలో ఇందూర్ కవులు నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బాసర దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన కవులు దారం గంగాధర్, జనగామ చంద్రశేఖర శర్మ, తొగర్ల సురేష్, చెన్న శంకర్, పురం శంకర్, సిరిగాద శంకర్, ఉషకోయల సత్యనారాయణ, డాక్టర్ పింగళి గంగధర్ రావు, అజయ్ కుమార్, కనకయ్య తదితరులు పాల్గొని కవితా గానం చేశారు. ఈ సందర్భంగా బాసర దేవస్థానం ఆలయ ఏఈవో సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుంచి అనేక మంది కవులు వచ్చి కవితలు ఆలపించడం అభినందనీయమన్నారు. వచ్చే దసరా నవరాత్రులలో వంద మంది కవులతో కవి సమ్మేళనం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు.

కవిత ఓడినా పింఛన్లు బంద్ కాలేదు



కార్నర్ మీటింగ్ మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పాల్గొన్న పార్టీ నేతలు

ఖలీల్‌వాడి: గత ఎన్నికల్లో కల్వకుంట్ల కవితను ఓడించినా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లు బంద్ కాలేవని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 49వ డివిజన్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కసాబ్‌గల్లిలో ఏర్పాటు చేసిన కర్నార్ మీటింగ్‌లో డీసీసీ అధ్యక్షుడు మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు కేసీఆర్ అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలు అందవని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, సంక్షేమ పథకాలను ఏ రాజకీయ పార్టీ ముట్టుకోదని తెలిపారు. కవిత ఓడిపోయినా జిల్లా ప్రజలకు పింఛన్లు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని చెప్పారు. ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతి రూ.4వేలు అందిస్తామని తెలిపారు. పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్‌హుందాన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో ఇరు పక్షాలకు న్యాయం





ఆర్మూర్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు.. బోధన్ కోర్టులో..

ఆర్మూర్‌టౌన్: లోక్ అదాలత్‌లో ఇరు పక్షాలకు న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, జూనియర్ సివిల్ జడ్జి దీప్తి పేర్కొన్నారు. ఆర్మూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు కేసులను పరిష్కరించారు. కక్షిదారులను విచారించి రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించారు. అనంతరం సివిల్, ఎక్సైజ్, బ్యాంకులకు సంబంధించిన కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వకులాభరణం వెంకటేశ్వర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో..

బోధన్: పట్టణంలోని కోర్టులో శనివారం మండల న్యాయ సేవ అధికార సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ ఇతర 191 కేసులు పరిష్కరించారు. ఇందుకు 5వ జిల్లా అదనపు న్యాయమూర్తి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రుభిన ఫాతిమా నేతత్వంలో మూడు బెంచ్ లను ఏర్పాటు చేశారు.

బీసీల మధ్య చిచ్చుపెడుతున్న బీఆర్‌ఎస్



మాట్లాడుతున్న రాజా నరేందర్‌గౌడ్

ఖలీల్‌వాడి: రుణాల కోసం బీసీల మధ్య బీఆర్‌ఎస్ ప్రభుత్వం చిచ్చు పెడుతుందని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజానరేందర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కులవృత్తులకు రూ. లక్ష ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించి ఇతర బీసీ కులాల వారిని ప్రభుత్వం విస్మరిస్తుందని ఆరోపించారు. దీంతో రుణాల పేరుతో బీసీల మధ్య కేసీఆర్ చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. కుల వృత్తులు ప్రతి బీసీ కులంలో ఉన్నాయని బీఆర్‌ఎస్ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలన్నారు. అర్హత ఉన్న ప్రతి బీసీకి రూ. లక్ష అందించాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. బీసీలు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులను రుణాల కోసం నిలదీయాలని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ కాంగ్రెస్ తరపున బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారని ముందుగానే గ్రహించిన కేసీఆర్ బీసీల మధ్య ఐకమత్యాన్ని దెబ్బతీయడానికి ఇలాంటి పథకంతో ముందుకు వచ్చారని తెలిపారు. 2014 నుంచి 2022 వరకు బీసీ సబ్సిడీ రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 55,183.57 కోట్లు కేటాయించగా అందులో 17,231.75 కోట్లు మాత్రమే రిలీజ్ చేసిందని, ఇందులో ఖర్చు చేసింది కేవలం రూ.6078.09 కోట్లు మాత్రమేనన్నారు. ఎంబీసీల కోసం రూ.335 కోట్లు కేటాయించగా మంజూరు చేసింది కేవలం రూ.65.51కోట్లు మాత్రమేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 లక్షల మంది స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ కుమార్, నగర ఓబీసీ అధ్యక్షులు నాగరాజ్, సంజీవ్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా సెల్ టవర్ ఏర్పాటు!



వెంచర్‌ప్లాట్‌లోకి తీసుకువచ్చిన టవర్ సామగ్రి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ రోడ్డులోగల ఓ ప్రయివేటు వెంచర్ ప్లాట్‌లో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా సెల్ టవర్ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ప్లాట్ యజమానితో రహస్య ఒప్పందం చేసుకుని నిర్మిస్తుండటంతో అదే వెంచర్‌లోని ప్లాట్ల యజమానులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సెల్ టవర్ నిర్మిస్తే ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రారని, రేడియేషన్ ప్రభావంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే సెల్ టవర్ నిర్మాణం ఆపాలని గ్రామస్తులు, ప్లాట్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై అధికారులకు ఫిర్యాదు చేస్తామని, నిర్మాణాన్ని అడ్డుకుంటామని పేర్కొంటున్నారు. కాగా సెల్ టవర్ నిర్మాణంపై ఫిర్యాదులు వస్తున్నాయని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశ్నించగా, నిర్వాహకులు కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే..



బీఆర్‌ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన మేరు సంఘాల సభ్యులు, నందిపేట మండలం లక్కంపల్లి, వెల్మల్ గ్రామాలకు చెందిన పలు కుల సంఘాల సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారిని బీఆర్‌ఎస్ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను ప్రజలు మూడోసారి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామన్నారు. నాయకులు పూజ నరేందర్, ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

13న కేంద్ర మాజీ మంత్రి రాక

పెర్కిట్(ఆర్మూర్): పట్టణంలోని క్షత్రీయ కల్యాణ మండపంలో ఈ నెల 13న నిర్వహించే బీజేపీ వివిధ మోర్చాల కార్యవర్గ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్ తెలిపారు. పెర్కిట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఎంపీ ధర్మపురి అర్వింద్ హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. నాయకులు పాన్ శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, భవాని నవీన్, పులి యుగంధర్, చిక్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,750	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,933	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	50	క్యాప్సికం	60	80
బెండకాయ	30	50	గాజరుగడ్డ	35	50
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	60
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	120	140	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	18	40
వంకాయ	20	40	గోబిపువ్వు	25	50
పాలకూర	30	50	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	45	60
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	60	80			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



వర్ని: రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తుందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మోర్చా సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర పథకాలు, చేపట్టిన పనుల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. వచ్చే అసెంబ్లీ ఎ న్నికల్లో బీజేపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ బాన్సువాడ నియోజకవర్గ బాధ్యులు మాల్యాద్రిరెడ్డి, ఇన్‌చార్జి భాస్కర్, మండల అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1: కొషిక్‌వర్మ- 10.50; విమానం-1.30, 7.30; పరేషాన్-4.30, ఇంటింటి రామాయణం -10.30

స్క్రీన్-2: టక్కర్ -10.50 ,7.30; మేమ్ ఫేమస్ - 01.35; విమానం -4.30; అన్‌స్టాపబుల్ -10.20

స్క్రీన్-3: ట్రాన్స్‌ఫార్మర్స్ -11.00,4.40, 7.30,10.30,10.40; యూనివర్సిటీ -1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1: విమానం -11.10,4.50,10.35; జర హట్‌కే జర బచ్‌కే(హిందీ)-1.55; టక్కర్ -7.35

స్క్రీన్-2: టక్కర్ -10.15; 3డీ-ట్రాన్స్‌ఫార్మర్స్(ఇంగ్లీష్) - 1.15, 4.10, 7.05, 10.00

స్క్రీన్-3: అన్‌స్టాపబుల్ -11.10 7.45; పరేషాన్ -1.45; స్పైడర్‌మాన్- (ఇంగ్లీష్) -4.40; మేమ్ ఫేమస్ -10.20

స్క్రీన్-4: కౌశిక్‌వర్మ -11.05; ఇంటింటి రామాయణం -4.20,7.15; జర హట్‌కే జర బచ్‌కే(హిందీ) -10.10

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	ట్రాన్స్‌ఫార్మర్స్
లలితామహల్	టక్కర్
విజయ్	అన్‌స్టాపబుల్